మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక


RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 361 బుధవారం 21 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




3లో..



## కైలాస్ యాత్రలో చిక్కుకుపోయిన యాత్రికులు

మన గళం, న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్‌లోని పిథోరగఢ్ జిల్లాలో భారీగా కొండ చరియలు విరిగిపడ్డాయి. కైలాస్ యాత్ర ప్రధాన మార్గం లో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో వందలాది మంది కైలాస మానసరోవర్ యాత్ర యాత్రికులు అక్కడ చిక్కుకుపోయినట్లు 2లో..

## జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నల వర్షం



– వెలుగులోకి కీలక విషయాలు

మన గళం డెస్క్ : గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థానీ ఏజెంట్లతో ఆమె క్రమం 2లో..

## సైనికుల కంటే పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



మన గళం, అమరావతి : దేశ సరిహద్దుల్లో సైనికులు ఎంతటి అప్రమత్తతతో విధులు నిర్వర్తిస్తారో, రాష్ట్రంలో అంతర్గత భద్రత విషయంలో పోలీసులు కూడా అంతే జాగరూకతతో వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదులకు సున్నితమైన లక్ష్యంగా మారాయని, ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు 2లో..

# పేర్లు రాసి పెట్టుకోండి సినిమా చూపిస్తాం



- ☐ మరోసారి వార్నింగ్ ఇచ్చిన జగన్
- ☐ కూటమి ప్రభుత్వం, అధికారులకు జగన్ తీవ్ర హెచ్చరిక
- ☐ అన్యాయాలు చేస్తే ఎవరినీ వదిలేది లేదని వార్నింగ్
- ☐ రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన సాగుతోందని విమర్శ
- ☐ వైసీపీ అధినేత జగన్

మన గళం, అమరావతి : వైసీపీ అధినేత జగన్ మరోసారి కూటమి ప్రభుత్వం, కొందరు అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అన్యాయాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సమయం వచ్చినప్పుడు కచ్చితంగా "సినిమా చూపిస్తాం" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస ప్రభుత్వం నడుస్తోందని జగన్ ఆరోపించారు. "కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు. కేసులకు, జైళ్లకు బెదిరిపోకూడదు. అలా అయితేనే రాజకీయాలు చేయగలం. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు ఆ విధంగానే ఉన్నాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నారని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపిస్తోందని దుయ్యబట్టారు. తిరువూరు వంటి ప్రాంతాల్లో వైసీపీకి సంఖ్యాబలం ఉన్నప్పటికీ, టీడీపీ పోటీకి దిగడం, వైసీపీ ఆధిక్యం ఉంటే ఎన్నికలను నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వారిని అరెస్టులు చేస్తూ, టీడీపీ వారిని వదిలేస్తున్నారని విమర్శించారు. "మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి, కొడతానంటే కొట్టమనండి. కానీ, మాకూ సమయం వస్తుంది. అప్పుడు అన్యాయాలు చేసిన ప్రతి ఒక్కరికీ సినిమా చూపిస్తాం. రిటైర్ అయిన వారిని కూడా లాక్కొచ్చి తీరుతాం. దేశం విడిచి పారిపోయినా రప్పిస్తాం" అని జగన్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. చంద్రబాబు నాటిన విత్తనాలే ప్రస్తుత పరిస్థితులకు కారణమని, మహిళలని కూడా చూడకుండా నెలల 2లో..

## ఛార్జీలపై మెట్రో తాజా నిర్ణయం



మన గళం, హైదరాబాద్ : మెట్రో ఛార్జీల విషయంలో ఎల్ అండ్ టీ సంస్థ దిగొచ్చింది. ప్రస్తుతం పెంచిన ఛార్జీలలో 10 శాతం రాయితీని ప్రకటిస్తూ ఎల్ అండ్ టీ సంస్థ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 24వ తేదీ నుంచి ఈ రాయితీలు వర్తించనున్నాయని సంస్థ ప్రకటించింది. కాగా.. మెట్రో కనీస ఛార్జీలు రూ.10 నుంచి రూ.12కు, గరిష్ఠ ఛార్జీలు 2లో..

## రేషన్ విధానంలో కీలక మార్పు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. జూన్ 1 నుంచి చౌక ధరల దుకాణాల (రేషన్ షాపుల) ద్వారానే రేషన్ సరుకుల సరఫరా జరుగుతుందని పౌరసరఫరాల శాఖ 2లో..



## లిక్కర్ స్కాంపై ఎవ్వరూ మాట్లాడొద్దు

మన గళం, అమరావతి : ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈరోజు (మంగళవారం) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించడంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం 2లో..

## నిజాన్ని నిర్భయంగా చెప్పడం ప్రకాశం పంతులు నైజం

- టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతికి మంత్రి లోకేశ్ నివాళి
- ఆంధ్ర రాష్ట్ర తొలి సీఎంగా ప్రగతికి బాటలు వేశారన్న లోకేశ్



మన గళం, అమరావతి : ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు 'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రకాశం పంతులు సేవలను, ఆశయాలను ఈ సందర్భంగా లోకేశ్ స్మరించుకున్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి విశేషమైన బాటలు వేశారని పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకాశం పంతులు నిరంతరం శ్రమించారని కొనియాడారు. సమాజంలో జరిగే 2లో..

## ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల




మన గళం, అమరావతి : రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఏపీ ఐసెట్ – 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలను ఆంధ్రా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీపీ 2లో..

# కైలాస్ యాత్రలో చిక్కుకుపోయిన వందలాది మంది యాత్రికులు

మొదటిపేజీ తరువాయి

తెలిసింది. కొండచరియలు విరిగిపడటంతో ఆ మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీంతో ఇరువైపులా వందలాది మంది స్థానికులు, యాత్రికులు చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుపై పడిన బండరాళ్లను తొలగించి రోడ్డు పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు. పర్వత ప్రాంతం కావడంతో సహాయక చర్యలకు సాంకేతికంగా కొన్ని అవాంతరాలు ఎదురవుతున్నాయి. అయితే, విపత్తు నిర్వహణ బృందాలు యాత్రికులను సురక్షితంగా బయటకు తీసుకుని వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు.

# జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నల వర్షం

మొదటిపేజీ తరువాయి

తప్పకుండా సంప్రదింపులు జరిపిందని, వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. తమ కస్టడీలో ఉన్న జ్యోతిపై దర్యాప్తు అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో సంబంధాలు, అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీ గురించి ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో లోతుగా ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. జ్యోతి పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్ పర్యటనలపై కూడా ఆరాతీస్తున్నారు. ఈ విషయాన్ని హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సవాన్ వెల్లడించారు. అంతేకాదు పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వరకు ఆమె సంబంధాలను ఏర్పరచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీలో పాక్ రాయబారి డానిష్‌తో సంబంధాలపై ఆమె బుకాయించినట్లు తెలిసింది. సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా ను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది.

# సైనికుల కంటే పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

యంత్రాంగాన్ని, పరిపాలన సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తాను లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. గన్నవరం విమానాశ్రయంలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గతంలో కోయంబత్తూరు, హైదరాబాద్‌లలో జరిగిన ఉగ్రవాద దాడులను ప్రస్తావిస్తూ, ఆ సంఘటనలు తలచుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో ఉగ్రవాదుల జాడలు కనిపించిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని డీజీపీ గారిని లేఖ ద్వారా కోరాను. పాలనా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని ఉగ్రవాద జాడలున్న వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించాను" అని పవన్ వివరించారు. ముఖ్యంగా వలస వచ్చే వారి విషయంలో సరైన నిఘా ఉంచడం ద్వారా సంభవించబోయే ప్రమాదాలను నివారించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, తీర ప్రాంతంలో కూడా నిరంతర పర్యవేక్షణ, నిఘాను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. "గతంలో కాకినాడలో బయట వ్యక్తులు బోట్లలో వచ్చినట్లు కొన్ని వార్తలు వచ్చాయి. తీరంలో కొత్త వ్యక్తుల కదలికలు, వారి కార్యకలాపాలను నిశితంగా గమనించాలి. పోలీసులు అజాగ్రత్తగా ఉండకుండా అంతర్గత భద్రత విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని ఆయన హితవు పలికారు. ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రాష్ట్రంలో కొన్ని ఉగ్రవాద జాడలు కనిపించినట్లు తెలిసిందని, ఈ పరిణామాల దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అంతర్గత భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని పోలీసులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిజాన్ని నిర్భయంగా చెప్పడం ప్రకాశం పంతులు నైజం

మొదటిపేజీ తరువాయి

అన్యాయాన్ని ధైర్యంగా ఎదిరించడం, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడం టంగుటూరి ప్రకాశం పంతులు గారి సహజ లక్షణాలని లోకేశ్ కీర్తించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆంధ్ర రాష్ట్ర సాధనలోనూ ఆయన అత్యంత కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. ప్రకాశం పంతులు గారి జీవితం, ఆయన ఆచరించిన విలువలు నేటి యువతరానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఆయన నిర్దేశించిన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పేర్లు రాసిపెట్టుకోండి... సినిమా చూపిస్తాం

మొదటిపేజీ తరువాయి


తరబడి జైళ్లలో పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒక కేసులో బెయిల్ వస్తే, వెంటనే మరో కేసు నమోదు చేస్తున్నారని, వల్లభనేని వంశీ విషయంలోనూ ఇలాగే వ్యవహరించారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన నందిగం సురేష్‌ను కూడా అన్యాయంగా నెలన్నరకు పైగా జైల్లో ఉంచి, బయటకు వచ్చిన తర్వాత మళ్లీ కేసు పెట్టి జైలుకు పంపారని మండిపడ్డారు. రేపు కచ్చితంగా వైసీపీ కార్యకర్తే నంబర్ వన్ అవుతాడని, కార్యకర్తలకు అండగా నిలబడతామని ఆయన భరోసా ఇచ్చారు. అన్యాయాలకు పాల్పడిన వారికి తగిన శాస్తి తప్పదని పునరుద్ఘాటించారు.

# లిక్కర్ స్కాంపై ఎవ్వరూ మాట్లాడొద్దు

మొదటిపేజీ తరువాయి

దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్



సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది.

# ఛార్జీలపై మెట్రో తాజా నిర్ణయం

మొదటిపేజీ తరువాయి

రూ.60 నుంచి 75కు పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో సంస్థ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. గతంతో పోలిస్తే ఛార్జీలు ఎక్కువగా పెరిగిన నేపథ్యంలో ప్రయాణికుల నుంచే కాకుండా ప్రతిపక్షాలు, వామపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కూడా పెరిగిన మెట్రో ఛార్జీల విషయంలో ఆలోచించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరింది. ఈక్రమంలో ఇటీవల పెంచిన మెట్రో ఛార్జీలను యాజమాన్యం సవరించింది. గత మూడు రోజులుగా పెరిగిన ఛార్జీలు అమలులోకి వచ్చాయి. తాజాగా పెరిగిన ఛార్జీల మొత్తంపై పది శాతం రాయితీ ఉంటుందని ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించడంతో.. ప్రయాణికులకు కాస్త ఊరట లభించినట్లైంది. నిత్యం హైదరాబాద్ మెట్రో ద్వారా దాదాపు 5 నుంచి ఐదున్నర లక్షల మంది ప్రయాణికులు వారి వారి గమ్యస్థానాలకు చేరుతూ ఉంటారు. దాంతో పెరిగిన ఛార్జీలు ప్రయాణికులపై అదనపు భారం పడినట్లైంది. ఛార్జీల పెంపుపై ప్రయాణికులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఎల్ అండ్ టీ సంస్థ పెరిగిన ఛార్జీలపై పునరాలోచన చేసి.. పెంచిన ఛార్జీలపై పది శాతం రాయితీ ప్రకటించింది. మెట్రో సంస్థ నిర్ణయంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో మొత్తం మూడు కారిడార్‌లో ముఖ్యంగా మియాపూర్ నుంచి ఎల్బీనగర్ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. అటు నాగోల్ నుంచి రాయదుర్గం మార్గంలో కూడా విపరీతంగా రష్ ఉంటుంది. ఈ రెండు మార్గాల్లో లాభాలు ఉన్నప్పటికీ జేబీఎస్, ఎంజీబీఎస్ మార్గం మాత్రం పూర్తిగా నష్టాల బాటలో నడుస్తోంది. ఈ క్రమంలో నష్టాల నుంచి గట్టెక్కేందుకు మాత్రమే ఛార్జీల పెంపు అనివార్యమైందే తప్ప ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం, ప్రయాణికులపై అదనపు భారం వేయడం తమ ఉద్దేశం కాదని మెట్రో సంస్థ ప్రకటించింది. ప్రభుత్వ ఆదేశాలను కూడా పరగిణలోకి తీసుకుని పెరిగిన ఛార్జీలపై దాదాపు పదిశాతం రాయితీ ఇస్తూ ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ నిర్ణయం తీసుకుంది.

# రేషన్ విధానంలో కీలక మార్పు

మొదటిపేజీ తరువాయి

మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అయితే, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రం గతంలో మాదిరిగానే ఇంటికే నేరుగా సరుకులు అందజేస్తామని ఆయన తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం, కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరాలు వెల్లడించారు.

గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29 వేల చౌక దుకాణాల ద్వారా బియ్యం సహా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ సమర్థవంతంగా జరిగేదని మంత్రి గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (ఎండీయూ) పేరిట ఈ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని ఆయన ఆరోపించారు. "9,260 మొబైల్ వాహనాల కోసం



అనవసరంగా రూ.1860 కోట్లు వృధా చేశారు. ఈ విధానం వల్ల లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా దాదాపు 30 శాతం మందికి రేషన్ అందడం లేదని మా దృష్టికి వచ్చింది" అని నాదెండ్ల మనోహర్ వివరించారు. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చిన తర్వాత జవాబుదారీతనం లోపించిందని, సరుకులు ఎటు వెళుతున్నాయో కూడా తెలియని దుస్థితి ఏర్పడిందని మంత్రి విమర్శించారు. ఈ వాహనాల ఆపరేటర్లపై వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, బియ్యం అక్రమ రవాణా కోసం ఏకంగా ఒక గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. "రాష్ట్రంలో 29 వేల రేషన్ దుకాణాలు ఉంటే, కేవలం 9 వేల వాహనాలు ఎలా సరిపోతాయి? దొంగ లెక్కలు చూపించి పెద్ద ఎత్తున బియ్యాన్ని పక్కదారి పట్టించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27 వేల చొప్పున పౌరసరఫరాల శాఖ చెల్లిస్తూ వచ్చింది. ఇన్ని లోపాలను గుర్తించి, అనేక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ ఎండీయూ వాహనాల విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయించాం," అని ఆయన తెలిపారు.

# ఏపీ ఐసెట్ ఫలితాలు విడుదల

రాజశేఖర్ విడుదల చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో అకడెమిక్ సెనేట్ హాలులో ఈ ఫలితాలను




మంగళవారం ఆయన విడుదల చేశారు. మే 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఐసెట్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ పరీక్షల కీని విడుదల చేసిన విషయం విధితమే.

# పొరుగు దేశం నేపాల్ లో భూకంపం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: హిమాల య దేశం నేపాల్‌లో మరోసారి భూమి కంపించింది. మంగళవారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.7గా నమోదైనట్లు జాతీయ భూకంప పర్యవేక్షణ, పరిశోధన కేంద్రం వెల్లడించింది. వారం రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది రెండోసారి కావడంతో స్థానికులలో కొంత ఆందోళన నెలకొంది. భూకంప కేంద్రం రాజధాని ఖాట్మండుకు వాయువ్యంగా సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాస్కీ జిల్లాలోని సినువా ప్రాంతంలో కేంద్రీకృతమైనట్లు అధికారులు గుర్తించారు. ఈ భూకంపం కారణంగా కాస్కీతో పాటు సమీపంలోని తనహు, పర్వత్, బాగ్లుంగ్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో కూడా ప్రజలు స్వల్ప ప్రకంపనలు గుర్తించినట్లు సమాచారం. అయితే, ఈ తాజా భూకంపం వల్ల ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి నష్టం గానీ, ప్రాణ నష్టం గానీ జరిగినట్లు తమ దృష్టికి రాలేదని అధికారులు స్పష్టం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో అల్ట్రాసౌండ్ స్కానింగ్,రక్త పరీక్షల కేంద్రాలను పెంచాలి

**– డివైఎఫ్ఐ నేతల డిమాండ్**

మన గళం,కర్నూలు వైద్యం : 9 జిల్లా లకు అందుబాటులో ఉన్న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో తక్షణమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మరియు రక్త పరీక్షల కేంద్రాలను పెంచాలనీ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర, నగేష్ లు డిమాండ్ చేశారు. రోజూ 1800 నుడి 2500 మంది రోగులు హాస్పిటల్ కి వస్తున్నారు. వీరి సంఖ్య కి అనుకునంగా ల్యాబ్ లో స్టాఫ్ మరియు ఎక్విప్మెంట్ పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి రోజూ ఉదయం నుండి అల్ట్రా సౌండ్ స్కానింగ్ దగ్గర 150 నుండి 200 మంది వరకు క్యూ కడుతున్నారూ టోకెన్ కోసం ఉదయం 9 నుండి మధ్యానం 12గం వరకు క్యూ ఉంటుంది అంతలోపు టోకెన్ దొరకలేదు అంటే మరి మధ్యానం 3 గం లైన్ లో ఉండాల్సి వస్తుంది. మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పాథాలజీ ల్యాబ్ దగ్గర వందలాది మంది క్యూ కడుతున్నారూ ఇక్కడ రక్త నమూనాలను సేకరణకు తగినంత మంది స్టాఫ్ ఉండటము లేదు. శాంపిల్ కలెక్షన్ సెంటర్స్ పెంచాలి సాయంత్రం 3 గం. లకు రిపోర్టులు ఇచ్చే సందర్భంగా మొత్తం గుంపు కుమికుడి సాధారణ రోగులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రోగుల సంఖ్య కి అనుకునంగా ల్యాబ్ కౌంటర్లు రిపోర్ట్ కౌంటర్లు పెంచాలి ఏ రోజు రిపోర్ట్స్ ఆ రోజు ఇస్తే రోగులు డాక్టర్స్ తో సూపించుకొని వెళ్లితే ఒక జబ్బు కోసం రోజులు తరబడి తిరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. ప్రజలకు డబ్బులు సమయం వృధా కాకుండా ఉంటుంది అని తెలిపారు.

## జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**–మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ నిర్వహణ**

**–మే 21 న జిల్లా స్థాయిలో యోగా దినోత్సవం సూచిక గా కర్టెన్ రైజర్**

**–జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం, మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర క్యాంపెయిన్ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని, అందుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్, అడిషనల్ ఎస్పీ ని ఆదేశించారు..జూన్ 21 న యోగా దినోత్సవం సందర్భంగా మే 21 వ తేది నుండి జూన్ 21 వ తేది వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.. అందులో భాగంగా మే 21 వ తేదీన జిల్లా స్థాయిలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్, డిఎంహెచ్వో ను ఆదేశించారు. యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా యోగా శిక్షకులకు శిక్షణ, ప్రజల్లో అవగాహన ముఖ్యాంశాలుగా ఉన్నాయన్నారు. శిక్షణ కోసం మండలానికి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను, అర్బన్ లో 4 వార్డులకు కలిపి ఒక ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లను గుర్తించి, జాబితాను సాయంత్రానికి ఇవ్వాలని కలెక్టర్ డిఎస్డిఓ ను ఆదేశించారు.. మే 21 నుండి 27 వరకు గుర్తించిన ట్రైనర్ ఆఫ్ ట్రైనర్ లకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు మే 28 నుండి జూన్ 3 వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. గ్రామ స్థాయిలో జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలను పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో, నిర్వహించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ, సెట్కూరు సీఈఓ లను ఆదేశించారు. జిల్లా స్థాయిలో ప్రజలకు యోగా పై అవగాహన కల్పించేందుకు గాను మే 27 వ తేది ర్యాలీ లను నిర్వహించాలన్నారు.. జూన్ 2వ తేదీన,రంగోలి పోటీలు నిర్వహించాలని కలెక్టర్ డిఆర్డిఏ, మెప్మా పిడి లను ఆదేశించారు. జూన్ 16వ తేదీ ఫ్యామిలీ యోగా ను నిర్వహించాలని, ఇందులో 3 తరాల వారు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. జూన్ 17 వ తేదీన 75 ఏళ్ళు దాటిన వారికి ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించాలని, జూన్ 18,19 తేదీలలో గ్రామం నుండి జిల్లా వరకు అన్ని స్థాయిలలో యోగా పోటీలు నిర్వహించాలన్నారు. యోగా లో పాల్గొనే వారితో రిజిస్ట్రేషన్లు చేయించాలని, ప్రజలు యోగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఎమ్హెచ్ఓ డా. శాంతి కళ, డిఆర్డిఏ పిడి రమణా రెడ్డి, మెప్మా పిడి నాగశివ లీల, యోగా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**– కేంద్ర కార్మిక సంఘాలు, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నిరసన ప్రదర్శన**




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్తంగా భాగంగా లేబర్ కోడ్లను రద్దు చేయాలని రైతుల పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలని ప్రధాన డిమాండ్లతో కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు కేంద్ర కార్మిక సంఘాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ఏఐటియుసి నగర కార్య దర్శి జి చంద్రశేఖర్ సి.ఐ.టి.యు ఓల్డ్ టౌన్ కార్యదర్శి విజయ్ అధ్య క్షత వహించారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి ఏ.ఐ.టి. యు.సి రాష్ట్ర కార్యదర్శి జే లలితమ్మ,సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు పి.ఎస్. రాధాక్రిష్ణ,ఎస్.మునెప్ప మాట్లా డుతూ కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడలు వలన కార్మిక వర్గం కనీస వేతనం ఉద్యోగ భద్రత ఎనిమిది గంటల పని విధా నం సమ్మె హ క్కు కోల్పోయేటు వంటి పరిస్థితి ఏర్పడిందని తక్షణ మే లేబర్ కోడ్లను రద్దు చేయా ల ని ఆమె డి మాండ్ చేశారు.మరి యు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేసేటు వంటి స్కీం వర్కర్లను గౌరవేతనం పేరుతో వారి శ్రమను దోచుకుంటున్నారని తక్షణమే ఆ శ, అంగన్వాడి, మధ్యాహ్న భోజ నం కార్మికులు,స్కూల్ ఆయాల ను స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి కార్మిక చట్టాల ప్ర కారం కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ ఐ సమాన పనికి సమాన వేతనం గ్రాజిటీ అమలు చేయాలని వారు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. మరియు బిజెపి ప్రభుత్వం ప్రభు త్వ రంగ సంస్థల ప్రవేశికరణ పేరు తో దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజె ప్పాలని ప్రయత్నం చేస్తుం దని తక్షణమే ప్రభుత్వరంగ సంస్థ లను. ప్రభుత్వ రంగంలోనే కొన సాగించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26,000 అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అసంఘటిత రంగంలో ఉన్నటువంటి ఆటోమాలి వ్యవసాయ కార్మికు లకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర బడ్జెట్లో మూడు శాతం నిధులు కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం మాట్లా డుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నల్ల చట్టాలను రద్దు చేస్తా నని,స్వామినాథన్ సిఫార సులు అమలు చేస్తానని, రైతుల పండిం చిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేస్తామని చెప్పి మాట తప్పడని వారు విమర్శిం చారు తక్షణమే కనీస మద్దతు ధర చట్టాన్ని తీసు కురావాలని దానికి చట్టబద్ధత క ల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారాయణ మాట్లాడు తూ పేదరిక నిర్మూలన కొరకు చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 200 రోజులు పని దినాలు చేసి రోజు కూలి 600 రూపాయలు పెంచా లని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిం చాల ని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఐ ఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు సుంకన్న ఐఎఫ్టియు జిల్లా నాయకులు సురేష్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మహేష్ ఏఐటీయూసీ నగర డిప్యూటీ కార్యదర్శి టి రామాంజనేయులు ఈశ్వర్,నల్లన్న మహేష్ ఆశ వర్క ర్స్ యూనియన్ నాయకు రాలు రమజాబి,రేణుక,రాము,నాగరా జు,రైతు జిల్లా సహా య కార్యదర్శి దంబోలా శ్రీనివాసరావు, రబియా సి.ఐ. టి.యు.నగ ర నాయకులు నర సింహులు, సాయిబాబా, అ బ్దుల్లా, ప్రభాకర్,హుస్సేన్,రాధా కృష్ణ,రవి,మైమూద్,కృష్ణ,సుధాకరప్ప,ఐ.ఎఫ్.టి.యు. నాయకుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు శ్రమ కోడ్‌లకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాల ధర్నా

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : మోదీ ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు శ్రమ కోడ్‌లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఐఎన్టీసీయు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి యం. సుంకన్న,ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: “మోదీ సర్కారు తీసుకొచ్చిన నాలుగు శ్రమ కోడ్‌లు భారత కార్మిక వర్గానికి పెనుముప్పుగా మారబోతున్నాయి. ఈ కోడ్‌లు ఉద్యోగ భద్రతను హరించి, సామాజిక భద్రత హక్కులను నిర్వీర్యం చేస్తాయి. యజమానులకు అపరిమిత అధికారం కల్పించి, కార్మికుల హక్కులకు భంగం కలిగించనున్నాయి. ఇది కార్మికుల హక్కులను దెబ్బతీయడంలో ఒక ఘోరమైన మైలురాయి. అందుకే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా ఈ న్యాయవిరుద్ధమైన చర్యలకు వ్యతిరేకంగా పోరాటంలో దిగాయి.”. ఈ నిరసన కార్యక్రమం ఐఎన్టీసీయు జాతీయ అధ్యక్షుడు,సెంట్రల్ ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ డా. జి. సంజీవ రెడ్డి పిలుపుమేరకు నిర్వహించారు. దేశవ్యాప్తంగా కార్మిక నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక సంఘాల ప్రతినిధులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, జూలై 9న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునెప్ప, కె.గోవింద్, శేఖర్, మోదిన్ భాష, షేక్షావలి,తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్యకు ఘనంగా నివాళులర్పించిన కార్మికులు.

మన గళం,కర్నూలు : పుచ్చలపల్లి సుందరయ్య ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిర్మూలించాలని అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడని సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి సిహెచ్ సాయిబాబా కొనియాడారు. సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఇండస్ట్రియల్ఎస్టేట్ హమాలీస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎస్టేట్ హమాలి అడ్డా దగ్గర సుందరయ్యకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యఅతిథిగా సిఐటియు న్యూ సిటీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాయి బాబా సిఐటియు నగర నాయకులు కే.ప్రభాకరు మరియు హమాలి కార్మికులు సుందరయ్యచిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ లిసుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును “కామ్రేడ్ పి.ఎస్.” అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ–ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం – దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య గారు అని కొనియాడారు పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని “కమ్యూనిస్టు గాంధీ” అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్నారు తండ్రినుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని వారన్నారు సుందరయ్య గారి ఆశయాలను పులికి పుచ్చుకొని రానున్న కాలంలో ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హామాల యూనియన్ నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**– సిఐటియు జిల్లా అధ్యక్షుడు పిఎస్ రాధాకృష్ణ డిమాండ్**



మన గళం,కర్నూలు వైద్యం : హాస్పటల్లో ప్రసరించిన తల్లి బిడ్డలను సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరుస్తున్న ఆంధ్రప్రదేశ్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆంధ్రప్రదేశ్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కృష్ణదేవరాయ సర్కిల్ ధర్నా చౌక్ నందు ఒకరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు అంతకుముందు దీక్షా శిబిరం నుంచి డ్రైవర్లందరూ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్ చేరుకొని కొద్దిసేపు ఆందోళన కార్యక్రమం చేపట్టి కర్నూల్ డిఆర్ఓ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారులిఅనంతరం ధర్నా శిబిరానికి చేరుకున్నారు ఈ కార్యక్రమం ఆ యూనియన్ అధ్యక్షులు రంగస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు న్యూ సిటీ కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ లు నిరాహార దీక్షకు కూర్చున్న వారికి పూలమాలు వేసి దీక్షను ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహన డ్రైవర్లుగా తల్లి బిడ్డలను సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేరుస్తూ తమ విధులు నిర్వహిస్తున్న డ్రైవర్ల పట్ల ఈ ప్రభుత్వము మొండిగా వ్యవహరిస్తున్నదని చాలీచాలని వేతనాలతో వారి కుటుంబాలను పోషించుకుంటూ ఉన్నారని అలాంటి డ్రైవర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఈ ప్రభుత్వం అమలు చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని వారన్నారు పని భద్రత కల్పించాలని పని చేసిన నెలలకు కూడా సరైన జీతాలు ఇవ్వడం లేదని ఇప్పటికే నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదేకాక ఎనిమిది గంటల పని విధానం కూడా అమలు కావడం లేదని ప్రభుత్వ సెలవులు కూడా వీరికి వర్తించకుండా ఉన్నాయని ప్రభుత్వం తక్షణమే ఆలోచించి వీరి సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్ యూనియన్ సిఐటియు అనుబంధ జిల్లా కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు పవన్ కుమార్ కిరణ్ సురేష్ చిరంజీవి, కోశాధికారి నరేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై అవగాహన సదస్సు



మన గళం,కర్నూలు క్రైం : ఈగల్ ఐ.జి.ఆకే రవి కృష్ణ ఆదేశాల మేరకు కర్నూలు టౌన్ మార్కెట్ యార్డ్ లో పని చేయుటకు వచ్చిన జిల్లాలో నలుమూలల ఉన్న కూలీలతో, అంతర్రాష్ట్ర ఎగుమతి, దిగుమతి చేయుచు న్న డ్రైవర్లతో, డ్రగ్స్ మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.

1. ఇందులో ఈగల్ ఎస్సై కె. సుజన్ కుమార్, మార్కెట్ యార్డ్ సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి,

కె.శేషగిరి శెట్టి టి.జి.గ్రూప్ ,కె. వెంకటేశ్వర్లు మార్కెట్ యార్డ్ అసిస్టెంట్ సెక్రటరీ, ఈగల్ సిబ్బంది

వై. ఎలీషా, ఫర్హాత్, రమేష్ లు పాల్గొన్నారు, ఈ సదస్సు లో సుజన్ కుమార్, శేషగిరి శెట్టి లు మాట్లాడుతూ కూలీల జీవితంలో గంజాయి వల్ల వచ్చే ప్రభావం గురించి చెబుతు గంజాయి పండించిన గంజాయి అమ్మిన గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసిన చట్ట ప్రకారం చాలా కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలియజేశారు అలాంటి సమాచారం ఏమైనా ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేయాలని తెలియజేశారు. మనం కష్టపడి సంపాదించే డబ్బు మందుల వెనుక పోతే, మన పిల్లలకు చదువు, కుటుంబానికి భవిష్యత్తు ఎలా ఉంటుంది? అందుకే, ఈ వ్యసనాలనుంచి దూరంగా ఉండాలి అని గంజాయి దుష్ప్రభావాలు గురించి వివరించారు.

డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు :

- శరీరాన్ని బలహీనంగా మారి నిరుత్సాహముతో ఉంటారు
- పనిలో చురుకుదనం తగ్గుతుంది
- కుటుంబ జీవితం ఆర్థికంగా ఇబ్బందికి గురవుతారు .
- ఆరోగ్యం క్షీణించి ప్రాణ నష్టం జరుగుతుంది. మీరూ మారితే, మీ పక్కవాళ్లు కూడా మారతారు అని ఈ రోజే నిర్ణయం తీసుకోండి అని చేరి వచ్చిన కూలీలతో అలాగే డ్రైవర్లతో “నేను ఎటువంటి డ్రగ్స్ ను వాడను నా కుటుంబం కోసం నేను ఆరోగ్యంగా ఉండేందుకు నిర్ణయం తీసుకుంటున్నాను మరియు డ్రగ్స్ గురించిన సమాచారం ఖచ్చితంగా 1972 కి తెలియజేస్తాము” అని ఈగల్ సెల్ ఎస్ఐ. సుజన్ కుమార్ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు.

# కర్నూలు-విజయవాడ మధ్య జులై 2 నుండి విమాన సర్వీసు ప్రారంభం

**– రాష్ట్ర మంత్రి టి.జి భరత్**



మన గళం,కర్నూలు సిటి : కర్నూలు నుండి విజయవాడకు జులై 2వ తేదీ నుండి విమాన సౌకర్యం ప్రారంభమవుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రస్తుతానికి సోమవారం, బుధవారం, శుక్రవారాల్లో ఈ సర్వీసు నడుస్తుందన్నారు. త్వరలో ప్రతి రోజూ ఈ విమాన సర్వీసు నడుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెప్పినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసు అందుబాటులోకి రావడం శు భపరిణామం అన్నారు. ఓర్వకల్లు పారిశ్రామికాభివృద్ధిలో విమాన సర్వీసు ఎంతో కీలకమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును పలుమార్లు కలిసి ఈ విషయంపై చర్చించినట్లు ఆయన గుర్తుచేశారు. అడిగిన వెంటనే దీనిపై స్పందించి విమాన సర్వీసు అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర మంత్రికి కర్నూలు జిల్లా ప్రజల తరుపున మంత్రి టి.జి భరత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఒక్క రూపాయి కార్యక్రమానికి శ్రీకారం




మన గళం,కర్నూలు రాజవిహార్ : ఒక్క రూపాయి కార్యక్రమానికి సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపకుడు,అధ్యక్షుడు ఎస్.అన్వర్ భాష శ్రీకారం చుట్టారు. తన తోటి డ్రైవర్లతో కలిసి ఆయన మరోసారి తన మావవత్వాన్ని చాటారు. ఆ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న డ్రైవర్లు అందించిన ఒక్క రూపాయి సాయంతో యాక్సిడెంట్ లో కాళ్లు,చేతులు కోల్పోయిన డ్రైవర్లకు,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న డ్రైవర్లకు, ఎన్నో విధాలుగా కష్టనష్టాలకు, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న డ్రైవర్లకు సాటి డ్రైవర్లు అందించిన ఒక్క రూపాయి సాయంతో వారిని ఆదుకుంటూ వాళ్లలో మనోధైర్యాన్ని నింపుతూ మేము సైతం మీకు అండగా డ్రైవర్లమున్నామని భరోసా కల్పిస్తున్నారు. ఆపద సమయంలో డ్రైవర్లను ఆదుకోవాలని ముందు చూపుతో సోషల్ మీడియా వేదిక ద్వారా యూట్యూబ్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక్క రూపాయి సాయం కోరిన వెంటనే రెండు తెలుగు రాష్ట్రాల డ్రైవర్లు అందించిన ఫోన్ పే ద్వారా అందించిన డబ్బులు సాయంతో ఈ డబ్బులు మంగళవారం ఎస్.అన్వర్ భాష ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కర్నూల్ డిస్టిక్ కర్నూల్ సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో కమిటీ సభ్యులు, డ్రైవర్లు, పత్రికా సోదరులు ,మీడియా మిత్రుల ఆధ్వర్యంలో డ్రైవర్ ఫయాజ్ కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్ ఫయాజ్ మాట్లాడుతూ సొంత రక్తసంబంధికులే ఆదుకోలేని ఈ రోజుల్లో తాను సోషల్ మీడియాలో ఈ సంస్థ చేసే పలు సహాయ సహకారాలు తెలుసుకొని ఒక ఫోన్ చేసిన వెంటనే తనకు సహాయం అందజేశారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండే డ్రైవర్లకు,ఆ సంస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ధన్యవాదాలు తెలిపారు. ఎంతోమంది తనలాంటి అభాగ్యులైన డ్రైవర్లకు ఈ ఒక్క రూపాయి కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ ,కాపాడుతూ సాయం అందిస్తూ ఆ సంస్థ ఎంతో ఎంతో ముందుకు సాగాలని కోరారు.

# ఎం.పి నాగరాజు కృషితో త్వరలోనే ప్రారంభం కానున్న కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు

**– జులై 2 నుంచి విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు ఎం.పి కి తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**




మన గళం,కర్నూలు రూరల్ : కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కృషితో కర్నూలు టూ విజయవాడ విమాన సర్వీసులు త్వరలో నే ప్రారంభం కానున్నాయి.. విజయవాడ కు విమాన సౌకర్యం పై ఎం.పి నాగరాజు ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలు మార్లు విన్నవించుకున్నారు.. తాజాగా ఈ నెల 16వ తేదీన జిల్లాకు వచ్చిన మంత్రి కి ఇదే విషయం పై వినతిపత్రం సమర్పించారు.. దీని పై వెంటనే స్పందించిన మంత్రి రామ్మోహన్ నాయుడు త్వరలోనే విమాన సర్వీసు ను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.. ఈ మేరకు మంగళవారం మంత్రి స్వయంగా ఎం.పి కి ఫోన్ చేసి జులై 2 వ తేదీ నుంచి కర్నూలు టూ విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.. దీంతో మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎం.పి కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్నో ఏళ్లుగా ఉన్న విజయవాడ విమాన సర్వీసు కళను ఎం.పి సాకారం చేయడంతో జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఫెడరేషన్ కప్ హ్యాండ్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

మన గళం,కర్నూలు స్పోర్ట్స్ : ఈనెల 23 నుంచి 26 వరకు ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్పూర్ లో జరగబోయే 36 వ జాతీయ స్థాయి ఫెడరేషన్ హ్యాండ్ బాల్ కప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు రియాజ్,జగదీష్,భువనేశ్వ లు ఎంపికైనట్లు జిల్లా సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను మంగళవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ స్టేడియంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఫెడరేషన్ కప్పు పోటీలలో విజేతలుగా నిలిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# సంపాదకీయం

సాహిత్య సామ్రాజ్ఞి సులోచనారాణి

యద్దనపూడి సులోచనారాణి. తెలుగు ప్రజలకు పరిచయం అవసరం లేని పేరు. దశాబ్దాల పాటు తెలుగు నవలా పాఠకులకు, తెలుగు సినిమా ప్రేక్షకులకు అభిమాన రచయిత్రి.తెలుగు నవలా సామ్రాజ్యాన్ని ఐదు దశాబ్దాల పాటు ఏలిన సాహిత్య సామ్రాజ్ఞి. ఆమె నవలల్లో సహజత్వం ఉట్టి పడుతుంది. ఆమె పాత్రలలో సజీవత్వం తొణికిస లాడుతుంది. పెళ్ళికాని యువతలో, గృహిణుల్లోనూ పాఠక శక్తిని పెంపొందించిన ఘనత ఆమెకే దక్కుంది. మధ్యతరగతి కుటుంబ పరిస్థితులే ఆమె పాత్రల నేపథ్యం కాగా, యువతీ యువకుల నుండి వయసు మళ్లిన వారి వరకు ఆమె అభిమాన రచయిత్రిగా మారారు. ఆధునిక జీవనశైలి కి భిన్నమైన, చర్విత చర్వణంగా దినచర్యలు కలిగిన నాటి పరిస్థితులలో రేడియో కార్యక్రమాలు వినడం, నవలలు చదవడం, అప్పుడప్పుడూ సినిమాలు చూడడం సర్వత్రా చోటు చేసుకున్న కాలంలో యద్దనపూడి నవలలు వయసు తో నిమిత్తం లేకుండా నిత్య పఠనాసక్తిని కలిగించాయి అంటే ఆమె రచనా వ్యాసంగం ఎంతటి ప్రభావాన్ని పాఠక లోకంపై చూపిందో స్పష్టం అవుతున్నది. చర్విత చర్వణం లా సాగే నాటి ప్రజా జీవన విధానాన్ని జాగ్రత్తగా గమనించి, తను పరిశీలించిన జీవితాలను కథా వస్తువులుగా తీసుకొని, పాఠకులకు నచ్చిన రీతిలో ఆమె రచనలు చేశారు. మధ్యతరగతి అమ్మాయిల ఊహలు, అంతరంగానికి, ఆశలకు, స్వాభిమానానికి యద్దనపూడి నవలలు అద్దంపడతాయని నాటి పాఠకులు భావించేవారు. అమ్మాయిల ఆత్మాభిమానం, తల వంచని వ్యక్తిత్వం, ఆత్మ విశ్వాసం, హుందాతనం, మాటకారితనం ప్రతి ఆడ పాత్రలో కనిపిస్తాయి. ప్రతివారి హృదయాలకు హత్తుకునేలా పాత్రల సృష్టి చేశారు. ఆలుమగల మధ్య ప్రేమలు, కుటుంబ కథనాలు రాయడంలో తనకు వేరెవరూ సాటిరారని నిరూపించారు. అందుకే ఆమె రాసిన నవలల ఆధారంగా అనేక సినిమాలు తీసినా అవి నేటికీ అద్భుత చిత్రాలుగా మన గలుగు తున్నాయి. అలాగే ఆమె రచనలు కేవలం సినిమాలు గానే కాక అనేక టీ.వీ. ధారా వాహికలుగా రూపొందించ బడ్డాయి.

1940లో ఏప్రిల్ 2న కృష్ణాజిల్లా మొవ్వ మండలంలోని కాజా గ్రామంలో జన్మించిన యద్దనపూడి సులోచనారాణి తొలిసారిగా చదువుకున్న అమ్మాయిలు చిత్రం ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగు పెట్టారు. 1965లో మనుషులు – మమతలు సినిమాకు కథను అందించారు. తర్వాత వీరు రాసిన మీనా, జీవన తరంగాలు, సెక్రటరీ, రాధాకృష్ణ, అగ్నిపూలు, చండీప్రియ, ప్రేమ లేఖలు, విచిత్ర బంధం, బంగారు కలలు లాంటి నవలలు చలన చిత్రాలుగా వచ్చాయి. అయితే సెక్రటరీ మాత్రం ఓ అద్భుత ట్రెండ్ సెట్టర్ గా మిగిలి పోయింది. ఆ రోజుల్లో ప్రతి యువకుడు ఓ రాజశేఖరంలా ప్రతి యువతీ ఆత్మాభిమానం గల జయంతిలా ఉండాలనుకునే వారు. 1965 లో మార్కెట్ లోకి వచ్చి సంచలనం సృష్టించింది సెక్రటరీ నవల. 20 వ శతాబ్దపు బెస్ట్ సెల్లర్ ఏకంగా 75 ముద్రణలు చేసుకున్న నవల ఇది. సీరియల్స్ గా వచ్చినపుడు పాఠకులను మంత్ర ముగ్ధులను చేసేవి కొన్ని నవలలు. సెక్రటరీ, జీవన తరంగాలు, మీన్నా, విజేత, ఆరాధన, కీర్తి కిరీటాలు, ప్రేమ లేఖలు, గిరిజా కల్యాణం, పార్థు, ఈ తరం కథ, ఆత్మీయులు, బంగారు కలలు, కథల్లో బహుమతి, ఐలవ్ యూ... ఇంకా ఎన్నో ఆమె అభిమానులు మెచ్చినవి. ఎన్ని సార్లు ప్రచురించినా, అన్ని ప్రతులూ అతి వేగంగా అమ్ముడు పోయేవి. సులోచనా రాణి శైలి అమోఘం, అనన్యం, అపూర్వం, అనితర సాధ్యం.

మీనా, జీవన తరంగాలు, సెక్రటరీ, రాధాకృష్ణ, అగ్నిపూలు, చండీప్రియ, ప్రేమలేఖలు, బంగారు కలలు, విచిత్ర బంధం, జై జవాన్, ఆత్మ గౌరవం తదితర నవలలను సినిమాలుగా తీశారు. యద్దనపూడి సులోచనారాణి వయస్సు మళ్లిన ఒంటరి మహిళల కోసం 'విన్' పేరుతో వృద్ధాశ్రమాన్ని నెలకొల్పారు. దాదాపు ఏడేళ్ల పాటు ఆశ్రమాన్ని నిర్వహించారు కూడా. అనారోగ్య సమస్యలు తలెత్తడం వల్ల తన ఆత్మీయులకు హెూం బాధ్యతను అప్పగించారు. అనాథ బాలలు, మురికివాడల్లోని పిల్లల కోసం తన ఇంటి ఆవరణ లోనే కొద్ది రోజుల పాటు ప్రత్యేక పాఠశాలను నిర్వహించారు. 'పరాశర' స్వచ్ఛంద సంస్థ ద్వారా అనాథ బాలల వసతి గృహాలు, వయోధికుల ఆశ్రమాలకు బియ్యం, పప్పు వంటి నిత్యావసరాలతో పాటు ఆర్థిక సహాయం అందించారు. సెక్రటరీ 50ఏళ్ల వేడుకలో పది మంది విద్యార్థులకు ఆర్థిక సహకారం ద్వారా చేయూత అందించారు. 2018, మే 21న అమెరికా లోని కాలిఫోర్నియాలో తన కూతురు నివాసంలో గుండె పోటుతో గుండెపోటుతో మృతిచెందారు.

# నీటిని వృథా చేస్తే కొళాయి కనెక్షన్ కట్

– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : నగరంలోని ఎవరైనా తాగునీటిని వృథా చేస్తే సంబంధిత గృహ, వాణిజ్య సముదాయ కొళాయి కనెక్షన్‌ను కట్ చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బాపూజీ నగర్, పాత బస్టాండ్, సి.క్యాంపు రైతు బజార్ ప్రాంతాల్లో పర్యటించారు. బాపూజీ నగర్ నందు డ్రైనేజీ కాలువలో మురుగునీరు ప్రవాహం అధికంగా ఉండటంతో సిల్ట్ తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యను పరిష్కరించాలని హెల్త్ ఆఫీసర్ ను ఆదేశించారు. అదే ప్రాంతంలో కొందరు తాగునీటిని వృథా చేస్తుండడాన్ని గమనించిన కమిషనర్ స్థానిక ప్రజలకు నీటిని సక్రమంగా వాడుకోవాలసిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైతే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ త్రాగు నీటిని వృథా చేస్తారో, అట్టి వారి కొళాయి కనెక్షన్ కట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, అయితే కొంతమంది విలువైన త్రాగు నీటిని రోడ్లు కడగటానికి, వాహనాలు కడగటానికి వాడుతూ తాగునీటిని దుర్వినియోగం చేయడం సమంజసం కాదన్నారు. తాగునీటిని పొదుపుగా వాడుకుంటూ నగరంలోని మిగిలిన ప్రజల త్రాగు నీటి అవసరాలకు నీరు అందుబాటులో ఉండుటకు సహకరించాలని కోరినారు. ఎవరైనా వృథా చేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి, కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌లను కమిషనర్ పరిశీలించి, అల్పాహారం చేస్తున్న వారితో ఆహార నాణ్యతపై ఆరా తీశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు వలి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

– 56, 57వ సచివాలయాల ఆకస్మిక తనిఖీ



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదేశించారు. మంగళవారం ఆయన బి.క్యాంపు 56వ, అరోర నగర్ 57వ సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేశారు. 56వ సచివాలయంలో విఆర్ఓ, ప్లానింగ్ కార్యదర్శులు అందుబాటులో లేకపోవడం, ఎక్కడికి వెళ్ళారో మూమెంట్ రిజిస్టర్‌లో నమోదు చేయకపోవడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సచివాలయ కార్యదర్శులు జవాబుదారీతనంతో పనిచేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సచివాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోకుండా, వారి మెప్పు పొందేలా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజలు వచ్చినప్పుడు సంబంధిత కార్యదర్శి సెలవులో ఉంటే ఇన్ ఛార్జ్ కార్యదర్శి ఆ బాధ్యతను తీసుకోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రతినెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి సచివాలయ పరిధిలో పక్కాగా చేపట్టాలని, సచివాలయాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులను సత్వరమే పరిష్కరించండి


-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులును సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసుల వివరాలను ఎప్పటికప్పుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ.6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ.45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ.1.73 కోట్ల రూపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రీమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం : సఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జావాలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఏ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

మనగళం, నంద్యాల :గత 8 సంవత్సరాలు గా హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ - నంద్యాల ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామని తెలిపారు. శోభాయాత్ర సహ ప్రముఖ్ యర్రగుంట్ల రాం ప్రసాద్ మాట్లాడుతూ 22 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట , చెక్క భజనలతో , హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ హైందవ శంఖారావం హిందూ




- విశ్వ హిందూ పరిషత్

సమాజంలో నింపిన స్ఫూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి , కమ్మయ్య , మోహన్ కిరణ్ , చింతలపల్లె వాసు , హిమ శేఖర్ , వెంకట సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాగొన్నారు.

## ఈనెల25నగంగాభవాని అమ్మవారి జాతర

మన గళం డోన్ పట్టణ సమీపంలో మాలిక్ బాబా గుడి దగ్గర వెలసిన గంగ భవాని అమ్మవారి జాతర చేయాలని రజక కుల పెద్దలు నిశ్చయించారు. కావున ప్రతి ఒక్క రజక కుటుంబ సభ్యులు పెద్దలు మహిళలు అందరూ కలిసికట్టుగా కుటుంబ సమేతంగా ఈ నెల 25వ తేదీ అనగా ఆదివారం రోజున బోనాలతో వచ్చి అమ్మవారి అనుగ్రహం పొందగలరని గంగ భవాని రజక బృందం వారు కోరడమైనది.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల రూపాయల సహాయం

మన గళం డోన్ మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త బి. ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున ఆర్థిక సాయం అందించబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులు డోన్ మాజీ శాసనసభ్యురాలు కోట్ల సుజాతమ్మ పార్టీ సభ్యత్వంగా తీసుకున్న రూ.100 భీమా పథకం ద్వారా లభించిన రూ.5 లక్షల ఇన్సూరెన్స్ కవరేజ్ పత్రాన్ని కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంలో సుజాతమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ,"ఈ ఆర్థిక సహాయం మీ కుటుంబానికి కొంతమేర ఊరట కలిగిస్తూ,భవిష్యత్తులో



ధైర్యంగా జీవించేందుకు తోడ్పడుతుంది" అని తెలిపారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం తమకు అత్యంత ముఖ్యమని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తమ కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ నిధి టీడీపీ కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా అందించబడినదని, ఇది పార్టీ చేపట్టిన ఒక మానవీయ చర్యగా ఆమె పేర్కొన్నారు.

## మదారపురం గ్రామ సచివాలయం పరిధిలో కిషోరిబాలికల వికాసం

మన గళం,వెల్దుర్తి : కిషోరి వికాస బాలికల వేసవికాలం ప్రోగ్రాం సందర్భంగా ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్ట్. వెల్దుర్తి సూపర్వైజర్ సరస్వతి మేడం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపారు. కిషోర్ వికాస బాలికలకు ప్రతి పనికి ధైర్యంగా ముందుండి పోరాడాలి.లి కిషోర వికాస బాలికలకు లింగ వివక్షన లేకుండా అబ్బాయిలతో పోటీపడి సమానంగా చదువుకోవాలి ప్రతి పనిలో చేసుకోవాలి యుక్తవయసులోవచ్చే మార్పుల గురించి సమస్యల గురించి క్షుణ్ణంగాఅర్థమయ్యే విధంగా వికాసబాలికలకు తెలియజేశాడు ఆరోగ్యంగా ఉండాలి మంచి పోషకాహారం తీసుకోవాలి కిషోర్ వికాస బాలికలకు సూపర్వైజర్ తెలపడమైనది తెలియజేసినాడు.




కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏ.ఎన్.యం.ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్స్ భార్గవి నాగలక్ష్మి ఆశ సత్యమ్మ. కిషోర్ వికాస బాలికలు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్నా

- వేదవతి ప్రాజెక్టు తో పాటు, కర్నూలు టూ బళ్లారి జాతీయ రహదారిని నిర్మిస్తాం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కలిసి కట్టుగా కృష చేయాలి
- ఎం.పి బస్తిపాటి నాగరాజు

మన గళం,ఆలూరు : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి అందరూ కలిసి కట్టుగా పని చేయాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఆలూరు లో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మహానాడు కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఎం.పి పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.. వేదవతి ప్రాజెక్టు తో పాటు కర్నూలు టూ బళ్లారి జాతీయ రహదారి ని నిర్మించి తీరుతామన్నారు.. కార్యకర్తలే



తెలుగుదేశం పార్టీకి బలమని, పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేసే ఏకైక నాయకుడు చంద్రబాబే అన్నారు..ఇక కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు..ఈ

## కేంద్ర ప్రభుత్వం పై 4 నల్ల చట్టాలను రద్దు చేయాలిఅని నిరసన



మన గళం డోన్ కేంద్ర కార్మిక సంఘాలు తో పాటు మే 20వ%నూ×ుఖజ% తలపెట్టిన దేశవ్యాప్త సారథిక సమ్మె దేశంలో పరిమాణాలు వల్ల జూలై 9 నాటికి వాయిదా పడింది ఈరోజు జరగవలసిన సమ్మె బదులు స్థానిక పాత బస్టాండ్ గాంధీ చౌక్ నందు ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శుల అన్వర్ అబ్బాస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సుంకయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము 44 చట్టాలను నాలుగు నల్ల చట్టాలుగా మార్చడం కేంద్ర ప్రభుత్వానికి తగదని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది నాలుగు నల్ల చట్టాల వలన దేశంలో ఉన్న రైతన్నలకు ఉద్యోగులకు కార్మికులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని%నూ×ుఖజ% డిమాండ్ చేస్తుంది. అంతేకాకుండా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారతత్వం చేయడం తగదని కేంద్ర ప్రభుత్వం అనుసరించే పని మంచిది కాదని%నూ×ుఖజ% పూర్తిగా రైతులు ఉద్యోగ కార్మికుల అండగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వంపై హెచ్చరించడం జరిగినది నాలుగు నల్ల చట్టాలను వెంటనే రద్దుచేసి రైతన్నలకు ఉద్యోగ కార్మికులకు కాపాడాలని లేనిచో రేపు నెల అనగా జులై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెకు%నూ×ుఖజ% ఆధ్వర్యంలో దిగుతామని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు కృష్ణ ఆటో యూనియన్ నాయకులు మస్తాన్ తదితర హమాలీ ఆటో కార్మికులు పాల్గొనడం జరిగినది.

# సిద్దేశ్వర అలుగు రాయలసీమ వెలుగు

మన గళం,ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు లోని పెన్షనర్ల కార్యాలయంలో రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిద్దేశ్వరం అలకు రాయలసీమ వెలుగు పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు కన్వీనర్ టీచర్ నాగన్న ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మే 31 న సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవమును భారీ ఎత్తున జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు అలాగే కూటమి ప్రభుత్వం రాయలసీమకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు ముఖ్యంగా ముఖ్యంగా కృష్ణానది యాజమాన్యం కర్నూల్ లో ఏర్పాటు చేయాలని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలని విభజన చట్టంలో ఉన్న రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కుని సాధించాలని వారు పిలుపునిచ్చారు మరి



- సిద్దేశ్వరం పోస్టర్ ఆవిష్కరణ

ముఖ్యంగా రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను ఆర్డీఎస్ వేదవతి గుండ్రేవులను వెంటనే చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ రఘు కాజా వివిధ ప్రజాసంఘాల నాయకులు కాశీ విశ్వనాథరెడ్డి రామకృష్ణారెడ్డి సత్యనారాయణరెడ్డి స్వామి దాసు నరసప్ప బతకన్న అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

బుధవారం
21 - 05 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు డిమాండ్







మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణంలో నేడు కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను కొనసాగించాలని, కార్మికులను కట్టు బానిసలు చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, గూడూరు పట్టణంలో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి జే, మోహన్ అన్నారు కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల కమిటీల పిలుపుమేరకు గూడూరులో పాతబస్టాండులో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల అధ్యక్షుడు గుంటప్ప అధ్యక్షతన కార్మికులు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు డివిజన్ కార్యదర్శి జే,మోహన్ హమాలీ సంఘం నాయకులు మద్దిలేటి ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, అంగన్వాడి నాయకురాలు సుజాత, ఆశా వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి శేషమ్మ, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు శాంతన్న,లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో కార్మికులు అనేక పోరాటాలు ప్రాణత్యాగాలు చేసి 1926 కార్మిక చట్టాలను సాధించుకున్నారని నాటి నుండి నేటి వరకు కార్మిక చట్టాల ద్వారా కార్మికులు అనేక ప్రయోజనాలు పొందుతున్నారని, బిజెపి ప్రభుత్వం 2019,2020 కరోనా కాలంలో ఏకపక్షంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 రకాల కార్మిక చట్టాలను కుదించి వాటిని నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి పార్లమెంట్లో తీర్మానం చేయడం దుర్మార్గమైన చర్యని, లేబర్ కోడ్ లపై దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక, సంఘాలు ముక్తకంఠంగా వ్యతిరేకిస్తున్నాయని, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం రూపాయలు 26,000/రూ ఇవ్వాలని, అలాగే శ్రామిక మహిళలకు చట్టాలు సౌకర్యాలు కల్పించాలని, గ్రాడ్యుటి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది, కానీ కేంద్ర బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును నిర్లక్ష్యం చేయడం చాలా దుర్మార్గమని అన్నారు, అదేవిధంగా ఢిల్లీ కేంద్రంలో రైతుల 4 నల్ల చట్టాలను రద్దు చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, 14 నెలలు పాటు ఆందోళనలు చేస్తే, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ఆందోళన చేసినప్పటికీ ఫిరంగిలతో,పోలీసుల లాటి చార్జీలతో,ముళ్ళకంపలతో, కేంద్ర ప్రభుత్వం రైతులను బెదిరించిన రైతులు భయపడకుండా ఉద్యమాలు చేశారని ప్రాణాలర్పించారు, అయినప్పటికీ నరేంద్ర మోడీ గారు నేటికీ రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకపోవ డం దేశ ప్రజలు గమనిస్తున్నారని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించిందని, దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలు పనులు చేసిన కూలీలు సరిగా రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,, అదేవిధంగా గూడూరు పట్టణంలో ఉపాధి హామీ పథకం అమలు చేసి పట్టణంలో ఉన్న పేద ప్రజలకు ఉపాధి పనులు కల్పించాలని, అన్నారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను కొనసాగించి నాలుగు లేబర్ కొడ్ లను రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రాట్యుటీ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాలని, హమాలి, బిల్డింగ్, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని, ఉపాధి హామీ కార్మికులకు బడ్జెట్ కేటాయించాలని, గూడూరు పట్టణానికి ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,,, ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు మధు, సుంకన్న, మద్దిలేటి, అంగన్వాడి కార్మికులు రత్నమ్మ, సునంద, రామలక్ష్మి, ఆశ వర్కర్లు కళావతి, పద్మావతి, ఆర్పీలు యశోద, భారతి, పార్వతి, మున్సిపల్ కార్మికులు రోజామని, నాగమణి, లక్ష్మీదేవి, వివో ఏలు దేవవరం, తదితరులు పాల్గొన్నారు

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (20.05.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత సందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం


మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (20.05.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి.. బయలు వీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు,



దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (20.05.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (19.05.2025) శ్రీ సిద్దేంద్ర నర్తన కూచిపూడి అకాడమీ. నందికొట్కూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, శ్రీశైలవాసా, అయిగిరినందిని, నమో నమో నటరాజ, శివ తాండవం, శంభో శివ శంభో, తదితర గీతాలకు అర్చన, రామతులసీ, శశికమల, వెంకటపూజిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

## శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో పంచముఖి ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు



మన గళం, : శ్రీశైలం ప్రాజెక్ట్ కాలనీ సుండిపెంట సులమన్ సెంటర్ నందు శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి వారి దేవాలయం నందు గురువారం నాడు ఆంజనేయ స్వామి జయంతి ఘనంగా నిర్వహించినట్లు ఆలయ పూజారి శ్రీధర్ శర్మ తెలిపారు. జయంతి సందర్భంగా శ్రీ స్వామివారికి గురువారం ఉదయం 7.30 అభిషేకము,9.30 ఆకు పూజ,12.30 తీర్థ ప్రసాదములు, గొప్ప అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడుతున్నాయి. సాయంత్రం 6 గంటలకు హనుమాన్ చాలిస్ 11 సార్లు చదవబడును 7.45 శ్రీ స్వామివారి పల్లకి సేవ నిర్వహించబడతాయి. అనంతరం మంత్రపుష్ప జరుగును. కావున భక్తులందరూ ప్రత్యేక పూజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పుల్ ను పరిశీలించేందుకు వచ్చిన పూణేకి చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సైంటిస్టులు





మనగలం : శ్రీశైలం డ్యామ్,: శ్రీశైలం డ్యామ్ ప్లాంజ్ పూల్, గ్యాలరీ,డ్యామ్ గేట్స్, సిలిండర్లు పరిశీలించిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సైంటిస్టులు నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యామ్ కు పూణే చెందిన సి.డబ్ల్యు.పి.ఆర్.ఎస్. కు చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సైంటిస్టులు చేరుకుని ముందుగా వ్యూ పాయింట్ వద్ద డ్యామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు డ్యామ్ అధికారులు సిడబ్ల్యూ పి ఆర్ ఎస్ బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సైంటిస్టులకు ప్లాంజ్ పూల్ గురించి వివరించారు అనంతరం సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ బృందం డ్యామ్ ప్లాంజ్ పూల్, గ్యాలరీ డ్యాం గేట్స్ సిలిండర్లను పరిశీలించారు ఈ రోజు రేపు శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పుల్ ను లోతును పరిశీలించేందుకు వచ్చినట్లు పూణేకి చెందిన సెంట్రల్ వాటర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సైంటిస్టులు తెలిపారు....

## కోడుమూరులో సిఐటియు. ఏఐటియుసి. సిపిఎం. సిపిఐ. అంగన్వాడి. ఆశ. ఆటో. హమాలి. గ్రామపంచాయతీ. చేనేత కార్మికులు నిరసన కార్యక్రమం




మన గళం కోడుమూరు: కోడుమూరులో సిఐటియు. ఏ ఐ టి యు సి. సిపిఎం. సిపిఐ. అంగన్వాడి. ఆశ. ఆటో. హమాలి. గ్రామపంచాయతీ. చేనేత కార్మికులు వీరి ఆధ్వర్యంలో శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్లో నిరసన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న. ఏఐటియుసి మండల కార్యదర్శి మద్దూర్ రాముడు వీరి అధ్యక్షతన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజు. సిపిఐ మండల కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ మన దేశంలో పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తెచ్చింది వీటిని రద్దు చేయాలని రైతుల పండించిన పంటలకు మద్దతు ధర చెల్లించాలని ప్రతి రైతు కుటుంబానికి 20 వేల రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని వారన్నారు. చేనేత కార్మిక సంఘంజిల్లా అధ్యక్షులు కే లక్ష్మన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం నేతన్న నేస్తం ద్వారా ప్రతి కుటుంబానికి 24 వేల రూపాయలు ఇచ్చి ఎంతో ఆసరాగా ఉండేది ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కావస్తుంది చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచితంగా కరెంటుఇవ్వాలి అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రతి చేనేత కుటుంబానికి 36 వేల రూపాయలు నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేయాలని వారు అన్నారు. సిఐటియు. జిపి వీరన్న.ఏఐటి యు సి మద్దూర్ రాముడు. ఆశ వర్కర్స్ యూనియన్ సుబేదా మాట్లాడుతూ. ఎన్నో ఏళ్లుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చారు కార్మికులకు ఎంతో ఇబ్బంది కలిగించే ఈ చట్టాలను లేబర్ కోడ్స్ రద్దు చేయాలి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి స్కీమ్ వర్కర్స్ అందరినీ కార్మికులుగా గుర్తించాలి బిల్డింగు ఆటో హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయాలి కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ఆశ అంగన్వాడి గ్రామపంచాయతీ




అధిక వ్యాపులతో పని భారాలు పెంచుతున్నారు 8 గంటలు ఉన్న పని సమయాన్ని కూడా 10 గంటలు పెంచి కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని వారన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మద్దిలేటి. వెంకటేష్.బజారి. మునుస్వామి. ఆశా వర్కర్లు సుబేదా. సరోజ. రేణుక. అంగన్వాడి వర్కర్స్. సంధ్య. లలిత. గీత. పార్వతి. రంగమ్మ. చేనేత కార్మికులు బి కుమార్. కే బుడ్డప్ప. తాయప్ప. మునుస్వామి. గంగాధర్. గిరి. వెంకటేష్. ఆటో కార్మికులు. శంకరు. బజారి. రంగడు. పరమేశు. రైతు సంఘం నాయకులు. రాజు తదితరులు పాల్గొన్నారు

## పంజాబ్ కింగ్స్ అదరహో..



మన గళం, : ఐపిఎల్ సీజన్ 2025లో పంజాబ్ కింగ్స్ అసాధారణ ఆటతో ప్లేఆఫ్‌కు చేరుకుంది. ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన పంజాబ్ అద్భుత ప్రదర్శనతో నాకౌట్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు 12 మ్యాచ్‌లు ఆడిన పంజాబ్ 8 విజయాలు సాధించి సత్తా చాటింది. ఒక మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. బ్యాట్‌తో కూడా రాణిస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. సీజన్ ఆరంభానికి ముందు పంజాబ్‌పై ఎవరికీ పెద్దగా అంచనాలు లేవు. ప్లేఆఫ్ బెర్త్ సంగతి అటుంచి కనీసం టాప్6లో నిలిచినా గొప్పే అంటూ విశ్లేషకులు సయితం అభిప్రాయపడ్డారు. కానీ ఈ సీజన్‌లో పంజాబ్ అసాధారణ రీతిలో రాణించింది. సమష్టిగా రాణిస్తూ ప్లేఆఫ్‌కు చేరుకుంది. జట్టు విజయాల్లో ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రియాంశ్ ఇప్పటికే సెంచరీతో ఆకట్టుకున్నాడు. ప్రభ్‌సిమ్రన్ కూడా నిలకడైనబ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలిచాడు. ఇద్దరు చాలా మ్యాచుల్లో జట్టుకు శుభారంభం అందించారు. నెహాల్ వధేరా, శశాంక్ సింగ్ తదితరులు కూడా తమవంతు సహకారం అందించారు. వీరు కూడా నిలకడగా బ్యాటింగ్ చేస్తూ తమవంతు పాత్ర పోషించారు. అయితే జట్టు ఈ స్థాయిలో ఉందంటే మాత్రం దానికి ప్రధాన కారణం శ్రేయస్ అయ్యర్ అద్భుత కెప్టెన్సీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. జట్టుపై శ్రేయస్ ముద్ర స్పష్టంగా కనిపిస్తోంది. సందర్భోచితంగా నిర్ణయాలు తీసుకుంటూ జట్టును ముందుకు తీసుకెళుతున్నాడు. సహచరుల్లో కొత్త జోష్‌ను నింపుతూ వారు మెరుగైన ఆట కనబరిచేలా చూస్తున్నాడు. దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ శ్రేయస్ బ్యాట్‌తోనూ సత్తా చాటాడు. కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్‌లోనూ అతను రాణిస్తున్నాడు. ఇది పంజాబ్‌కు కలిసి వచ్చే అంశంగా మారింది. ప్రభ్‌సిమ్రన్ కూడా అద్భుత బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్నాడు. ప్రియాంశ్ ఆర్యతో కలిసి పలు మ్యాచుల్లో జట్టుకు శుభారంభం అందించాడు. మిగిలిన మ్యాచుల్లోనూ సత్తా చాటేందుకు ఈ జోడీ సిద్ధంగా ఉంది. బౌలింగ్‌లో కూడా పంజాబ్ బలమైన శక్తిగా మారింది. హర్‌ప్రీత్ బ్రార్, యుజువేంద్ర చాహల్, అర్ష్‌దీప్ సింగ్, మార్కొ జాన్‌సెన్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్ వంటి మ్యాచ్ విన్నర్ బౌలర్లు జట్టులో ఉన్నారు. చాహల్, అర్ష్‌దీప్‌లు దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ మెరుగైన బౌలింగ్‌ను కనబరిచారు.

## అభిషేక్‌తో ఓవరాక్షన్.. దిగ్వేష్‌పై సస్పెన్షన్ వేటు..



మన గళం, : ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో ఆరంభం నుంచి లక్నో ఆటగాడు దిగ్వేష్ రాఠీ వివాదాలకు కేంద్రంగా ఉంటున్నాడు. వికెట్ తీసిన ప్రతీసారి అతను నోట్‌బుక్ స్టైల్‌లో సెలబ్రేషన్ చేసుకొని ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌కి ఆగ్రహం తెప్పించాడు. ఎన్నిసార్లు ఫైన్ వేసిన అతడు తన తీరును మాత్రం మార్చుకోలేదు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌తో అభిషేక్ శర్మ వికెట్ తీసిన దిగ్వేజ్ ఇంకాస్త మితిమీరి ప్రవర్తించాడు. దీంతో అతనిపై ఒక మ్యాచ్ సస్పెన్షన్ వేటు పడింది. ఈ సీజన్‌తో ఆరంగేట్రం చేసిన 23 ఏళ్ల దిగ్వేష్.. సీజన్ ఆరంభం నుంచి ఏ ఆటగాడి వికెట్ తీసిన నోట్‌బుక్‌లో రాసుకుంటున్నట్లు సైగ చేస్తూ సెలబ్రేట్ చేసుకుంటున్నాడు. దీని కారణంగా దిగ్వేష్ ఐపిఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘించి చాలాసార్లు గవర్నింగ్ కౌన్సిల్ ఆగ్రహానికి గురయ్యాడు. దీంతో జరిమానాలతో గవర్నింగ్ కౌన్సిల్ మొట్టికాయలు వేసిన దిగ్వేష్ తీరులో మార్పు రాలేదు. తాజాగా సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ వికెట్ తీసిన దిగ్వేష్ సెలబ్రేష్‌లో ఓవరాక్షన్ చేశాడు. చేతితో వెళ్లిపో అంటూ అభిషేక్‌కి సైగలు చేశాడు. అభిషేక్ కూడా అతని సహనాన్ని కోల్పోయి.. సీరియస్ అయ్యాడు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అంపైర్లు, తోటి క్రీడాకారులు సర్ది చెప్పడంతో ఇద్దరు వెనక్కి తగ్గారు. మ్యాచ్ అనంతరం అభిషేక్ మాట్లాడుతూ.. దిగ్వేష్‌తో మాట్లాడానని.. ప్రస్తుతం అంతా సద్దుమణిగి కూల్ అయిపోయాం అని చెప్పాడు. కానీ, నిబంధనలు ఉల్లంఘించినందుకు దిగ్వేష్‌పై ఒక మ్యాచ్ సస్పెన్షన్.. ప్రతి స్పందించినందుకు అభిషేక్‌కి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత, ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310